విధ్వంసం సృష్టించే సెబెక్స్-2

- అత్యంత శక్తివంతమైన పేలుడు పదార్థం
- అభివృద్ధి చేసిన ఎకనమిక్ ఎక్స్‌ప్లోజివ్స్
- భారత సాయుధ బలగాలకు గేమ్ ఛేంజర్



కొత్తగా అభివృద్ధి చేసిన పేలుడు పదార్థాల పేలుళ్ల ట్రయల్స్

న్యూఢిల్లీ, జూలై 1: సైనిక బలగాల శక్తిని మరింత పెంచే, అత్యంత శక్తివంతమైన పేలుడు పదార్థాన్ని భారత్ తయారుచేసింది. నాగపూర్‌కు చెందిన 'ఎకనమిక్ ఎక్స్‌ప్లోజివ్స్' సంస్థ అభివృద్ధి చేసిన 'సెబెక్స్-2'ను భారత నేవీ విజయవంతంగా పరీక్షించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన బాంబుల్లో ఒకటిగా నిలుస్తుందని తెలిపింది. ఇది టీఎన్‌టీ కంటే 2.01 రెట్లు విధ్వంసకరమని తేల్చింది. 'ఎకనామిక్ ఎక్స్‌ప్లోజివ్స్' అభివృద్ధి చేసిన మూడు పేలుడు పదార్థాలు.. భారత సైన్యానికి గేమ్ ఛేంజర్ అవుతాయని రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత ఆయుధాగారం, సైన్యం వద్ద ఉన్న సాంప్రదాయ బాంబులతో పోల్చితే.. అత్యంత ఫైర్ పవర్, ప్రాణాంతకతమైనవిగా ఈ పేలుడు పదార్థాలు నిలుస్తాయని 'ఎకనమిక్ ఎక్స్‌ప్లోజివ్స్' మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. పేలుడు శక్తిని 'టీఎన్‌టీ'(ట్రైనైట్రోటాల్యూనీ)తో పోలుస్తారు. బాంబుల టీఎన్‌టీ ఈక్వివలెన్స్ ఎంత ఎక్కువుంటే.. అంత ఎక్కువ పేలుడు, విధ్వంసం సంభవిస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వార్‌హెడ్స్, ఏరియల్ బాంబ్స్, ఇతర ఆయుధాల్లో వాడుతున్న బాంబుల టీఎన్‌టీ ఈక్వివలెన్స్ 1.25 నుంచి 1.30 వరకు ఉంటుంది. దీనికి రెండు రెట్లు శక్తివంతమైన బాంబుగా సెబెక్స్-2 నిలుస్తుందని పరీక్షలో తేలింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని వార్‌హెడ్స్, ఆర్టిలరీ షెల్స్, ఏరియల్ బాంబ్స్.. మొదలైన ఆయుధాల సామర్థ్యం మరింత పెరుగుతుందని 'ఎకనమిక్ ఎక్స్‌ప్లోజివ్స్' పేర్కొన్నది.

ఆదివారం ఇంఫాల్ నదిపై కూలిపోయిన వంతెన

మణిపూర్‌లో కూలిన బ్రిడ్జి

ఇంఫాల్: బీజేపీ పాలిత మణిపూర్‌లోని ఇంఫాల్ నదిపై గల బైలీ వంతెన ఆదివారం కూలిపోవడంతో ఒక ట్రక్ నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ట్రక్ డ్రైవర్ గల్లంతయ్యారు. మరో ముగ్గురిని స్థానికులు రక్షించారు. సాంకేతిక లోపం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఖేమ్‌చంద్ తెలిపారు.

డబుల్ ట్రబుల్ | ఇంజిన్

బీహార్‌లో కూలిన మరో వంతెన | పది రోజుల్లో ఆరో ఘటన

ఠాకర్‌గంజ్, జూలై 1: ఎన్డీయే పాలిత బీహార్‌లో వంతెనలు కూలడం ఆగేలా కనిపించడం లేదు! తాజాగా ఠాకర్‌గంజ్ బ్లాక్‌లో బంద్ నదిపై నిర్మించిన వంతెన భారీ వర్షాల ధాటికి కుప్పకూలింది. కోశీ దంగీ గ్రామంలో ఉన్న ఈ బ్రిడ్జ్‌ను 2008లో ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించారు. వరదల కారణంగా పూర్తిగా నీట మునిగిన ఈ వంతెన నీటి ప్రవాహ ఉధృతికి తట్టుకోలేక కూలిపోయింది. దీంతో పలుగ్రామ పంచాయతీలకు చెందిన 60 వేల మంది ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

ఆకాశంలో పేలిపోయిన చైనా రాకెట్

బీజింగ్, జూలై 1: చైనాలోని ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన స్పేస్ రాకెట్.. ప్రయోగ సమయంలో హఠాత్తుగా లాంచ్ ప్యాడ్‌ను వీడి ఆకాశంలోకి దూసుకెళ్లింది. అనంతరం అది వెంటనే ఆకాశంలో పేలిపోయి.. నేలను ఢీకొన్నది. ఆదివారం హెనాన్ ప్రావిన్స్‌లో 'టియాన్‌లాంగ్-3' రాకెట్ ప్రయోగంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాకెట్ మొదటి దశ హఠాత్తుగా యాక్టివేట్ కాగా, ఆకాశంలోకి దూసుకెళ్లి కుప్పకూలింది. రాకెట్ బాడీ, టెస్ట్ బెంచ్‌కు మధ్య నిర్మాణపరమైన వైఫల్యం రాకెట్ ప్రమాదవశాత్తు కుప్పకూలడానికి దారితీసిందని 'టియాన్‌బింగ్ టెక్నాలజీ' కంపెనీ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. లాంచ్ ప్యాడ్‌కు 1.5 కిలోమీటర్ల దూరంలోని పర్వతప్రాంతాల్లో రాకెట్ కుప్పకూలిందని, ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదని కంపెనీ తెలిపింది.

రోడ్డెక్కిన మొసలి!

ఆదివారం మహారాష్ట్రలోని చిప్లూన్‌లో భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా రాత్రివేళ ఎక్కడి నుంచో వచ్చి రోడ్డుపై తిరుగాడుతున్న ఒక మొసలి వాహనదారులను బెంబేలెత్తించింది! మొసలి దాదాపు 8 అడుగుల పొడవుంటుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

తప్పుడు ఆరోపణలు చేసిన భార్యపై కేసు పెట్టొచ్చు

భర్తకు కర్ణాటక హైకోర్టు అనుమతి

బెంగళూరు: భర్తపై తప్పుడు ఆరోపణలతో కేసు పెట్టిన భార్యకు కర్ణాటక హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆమెపై కేసు పెట్టేందుకు ఆమె భర్తకు స్వేచ్ఛనిచ్చింది. బాధిత భర్త దాఖలు చేసిన పిటిషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం, భర్త అమెరికాలో ఉంటున్నారు. పెండ్లి అయిన రెండు నెలల తర్వాత హెచ్1బీ వీసా గడువు ముగియనుండటంతో భర్త తిరిగి అమెరికాకు వెళ్లారు. తన భార్యను కూడా అమెరికాకు తీసుకెళ్లడానికి ఐదుసార్లు అపాయింట్‌మెంట్లకు ప్రయత్నించారు. కానీ ఆమె ఆసక్తి చూపలేదు. దీంతో ఆయన 2021 డిసెంబరు 3న విడాకుల కోసం బెంగళూరులోని కుటుంబ న్యాయస్థానంలో దరఖాస్తు చేశారు. 2022 ఫిబ్రవరి 3న భార్య తన భర్తపై ఫిర్యాదు చేశారు. తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులు ఛార్జిషీటును దాఖలు చేశారు. మేజిస్ట్రేట్ కోర్టు దీనిని 2022 జూన్ 14న విచారణకు చేపట్టింది. భార్య కోర్టుకు హాజరై తన భర్తకు లైంగిక రోగం ఉందని ఆరోపించారు. మరోవైపు రాజీ కోసం ప్రయత్నించినపుడు రూ.3 కోట్లు డిమాండ్ చేశారని భర్త ఆరోపించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ నాగప్రసన్న ఈ కేసు వివరాలను పరిశీలించారు. భార్యకు స్త్రీధనంగా 614 గ్రాముల వెండి, 160 గ్రాముల బంగారం ఇచ్చారని గమనించారు. భార్య తల్లి, సోదరుడు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, ఛార్జిషీటులోని వివరాలను పరిశీలించినపుడు భర్త వరకట్నం డిమాండ్ చేసినట్లు కాని, క్రూరత్వం ప్రదర్శించినట్లు కాని వెల్లడి కాలేదని గుర్తించారు. తనను అమెరికాకు తీసుకెళ్లడం పట్ల తన భర్త ఆసక్తి చూపలేదని భార్య చేసిన ఆరోపణలు కూడా సరైనవి కాదని తేలింది. దీంతో ఆ భార్యపై కేసు పెట్టేందుకు భర్తకు అనుమతి ఇచ్చారు.

గొంతులో వెంట్రుకలు

- ఆస్ట్రేలియా వ్యక్తికి అరుదైన సమస్య
- ధూమపానం వల్లేనని అనుమానం

సిడ్నీ: ఆస్ట్రేలియాకు చెందిన ఓ వ్యక్తి అరుదైన సమస్య బారిన పడ్డాడు. చాలా రోజులుగా గొంతులో ఇబ్బందిగా ఉండటం, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న ఆయన 2022లో వైద్యుల వద్దకు వెళ్లగా గొంతులో వెంట్రుకలు ఉన్నట్టు గుర్తించారు. 30 ఏండ్లుగా సిగరెట్లు తాగుతున్నందునే ఈ అరుదైన సమస్య వచ్చిందని వైద్యులు భావించారు. వెంటనే సిగరెట్లు మానేయాలని సూచించారు. ఎండోస్కోప్ ఆర్గాన్ ప్లాస్మా కాగులేషన్ అనే చికిత్స నిర్వహించి గొంతులోని వెంట్రుకల కణాలను కాల్చేశారు. అయితే, ఏడాది తర్వాత మళ్లీ వెంట్రుకలు రావడంతో తాజాగా మరోసారి ఇదే చికిత్స చేశారు.

గుజరాత్‌లో ముస్లిం యువకుడి హత్య

అహ్మదాబాద్: బీజేపీ పాలిత గుజరాత్‌లో జూన్ 22న రాత్రి ఓ ముస్లిం యువకుడిని దారుణంగా హత్య చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఆనంద్ జిల్లా చికోదర గ్రామంలో క్రికెట్ మ్యాచ్ ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్ చూడటానికి వచ్చినవారికి, సల్మాన్‌కు పార్కింగ్ విషయమై ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో సల్మాన్ మృతి చెందగా, మరో ఇద్దరు ముస్లింలు గాయపడ్డారు. నిందితుల్లో బీజేపీ ఎమ్మెల్యే బంధువు ఉన్నట్టు సమాచారం.

అరెస్ట్‌పై హైకోర్టుకు అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కేసులో తనను సీబీఐ అరెస్టు చేయడాన్ని ఆ రాష్ట్ర సీఎం కేజ్రీవాల్ సోమవారం ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. తనను మూడు రోజులపాటు సీబీఐ కస్టడీకి ఆదేశిస్తూ జూన్ 26న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా సవాల్ చేశారు. జూన్ 29న ఆయనను 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు పంపించింది. మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన తర్వాత కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు.

విమానం ఎక్కగానే భారత యువతి మృతి

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఘటన

న్యూఢిల్లీ: నాలుగేళ్ల తర్వాత ఇంటికి వస్తున్న ఆనందంలో విమానమెక్కిన మహిళ కాసేపటికే అందులోనే ప్రాణాలు విడిచింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగింది ఘటన. భారత సంతతికి చెందిన మన్‌ప్రీత్‌కౌర్ (24) మెల్‌బోర్న్‌లో ఉంటున్నారు. పంజాబ్‌లోని తన కుటుంబ సభ్యులను చూడాలన్న కోరికతో నాలుగేండ్ల తర్వాత జూన్ 20న న్యూఢిల్లీ మీదుగా పంజాబ్ వెళ్లేందుకు విమానం ఎక్కారు. అయితే, ఆ తర్వాత కాసేపటికే ఆమె విమానంలో ప్రాణాలు విడిచారు. సీటు బెల్టు పెట్టుకుంటుండగా ఆమె మరణించినట్టు స్థానిక మీడియా తెలిపింది. విమానాశ్రయానికి రావడానికి ముందే మన్‌ప్రీత్ అస్వస్థతకు గురైందని, అయినప్పటికీ ఇంటికి వెళ్లేందుకే మొగ్గుచూపిన ఆమె విమానం ఎక్కి సీటుబెల్టు పెట్టుకుంటుండగా కిందపడి అక్కడికక్కడే మరణించిందని ఆమె స్నేహితులు తెలిపారు. ఆమె టీబీతో బాధపడుతున్నట్టు రిపోర్టులు చెప్తున్నాయి.

UNANIMOUS EPIC BLOCKBUSTER
నేడే చూడండి

వరంగల్ జిల్లా
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాఖిక - వరంగల్ (3డి తెలుగు)
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
అశోక - హన్మకొండ (3డి)
భవాని 70 ఎ/సి - కాజీపేట్
శాంభవి 70 ఎ/సి - కాజీపేట్
స్పర్శ కళామందిర్ - జనగాం
ముకుంద్ - మహబూబాబాద్
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
కాకతీయ ఎ/సి - పరకాల
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
బాలాజీ ఎ/సి - ములుగు
విజికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్యకళామందిర్ - నేక్కొండ
నారాయణ - హసన్‌పత్తి
లక్ష్మీ 70 ఎ/సి - మరిపెడ
సన్‌సినిమా - రాయన్‌కమలాపూర్
మోహన్ ఎ/సి - కేసముద్రం
తిరుమల ఎ/సి - పాలకుర్తి
భారతీయ - వర్ధన్నపేట్
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
శ్రీలక్ష్మీ 70 ఎ/సి - డోర్నకల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరామ్ - ఖమ్మం (3డితెలుగు)
తిరుమల - ఖమ్మం (3డి)
SVC పూర్ణ - కొత్తగూడెం(3డి తెలుగు)
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
తొర్ ఎ/సి - పాల్వంచ
ఉదయభాస్కర్ - భద్రాచలం(2డి తెలుగు)
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
శాంతి 70 ఎ/సి - మధిర
సీతారామ - మణుగూర్(2డి)
సాయిబాలజీ - నేలకొండపల్లి
లక్ష్మీసల్వింహ - ఎన్కూరు
శ్రీదుర్గ కళామందిర్ - బోనకల్
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
బాలాజీ ఎ/సి - దమ్మాపేట్
వెంకట్రామ - తాల్లాడ
జగదాంబ - వెంకటాపురం
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్(3డి)
వెంకటేశ్వర - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తా2ఎ ఎ/సి - కరీంనగర్
శ్రీరామ ఎ/సి - జగిత్యాల
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల(2డి)
మురళి డీలక్స్ - జమ్మికుంట
సంగీత ఎ/సి- పెద్దపల్లి (3డి)
శివరామకృష్ణ - వేములవాడ
నటరాజ్ - హుజూరాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్ (3డి తెలుగు)
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్(హిందీ)
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
దర్శన్ - కామారెడ్డి (3డి తెలుగు)
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ ఎ/సి - భీంగల్
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
పరమేశ్వరి - బిచుకుంద
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్ (3డితెలుగు)
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
శ్రీరామ - వనపర్తి (3డి)
SVC సినిమాస్ - గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
SVC సినిమాస్ - గద్వాల్(3డి తెలుగు)
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటరమణ - మక్తల్
శ్రీమాధవ్ ఎ/సి- ఐజా
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
వసయాంభ - ముక్తిపాడు
వెంకటేశ్వర స్క్రీన్1 - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నల్గొండ జిల్లా
తిరుమల 70 ఎ/సి - నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ (3డి)
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ (3డి తెలుగు)
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
బిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
నవ్య 70 ఎ/సి - సూర్యాపేట్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
మల్లేశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామర్లచర్ల
వెంకటరామ - నేరేడ్‌చర్ల
సుజన 70 ఎ/సి - చిట్యాల
సత్యనారాయణ - చండూర్
వెంకటేశ్వర - వలిగొండ
విజయలక్ష్మీ ఎ/సి - నాంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ డిలక్స్ - ఆదిలాబాద్
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్ (హిందీ)
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల(2డితెలుగు)
నారాయణ -నిర్మల్ (2డి తెలుగు)
తిరుమల ఎ/సి - నిర్మల్
SVC జెమిని - మంచిర్యాల(3డి తెలుగు)
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
మహానంద - లక్సెట్టిపేట్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
రాఘవేంద్ర - జైన్నూరం

మెదక్ జిల్లా
సాయిదత్త 70 - మెదక్(3డితెలుగు)
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
Fully Renovated
ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్
బాలాజీ 70 ఎ/సి - సిద్దిపేట్
వెంకటేశ్వర - సిద్దిపేట్ (3డి)
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
ఏషియన్ మహేశ్వరి - సదాశివపేట్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
Fully Renovated
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి జిల్లా
తిరుమల - తాండూర్(3డి తెలుగు)
శాంతమహాల్ - తాండూర్
శైలజా - వికారాబాద్ (3డి)
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

రాయచూర్
మీరజ్ - రాయచూర్(హిందీ)
పద్మనాభ ఎ/సి - రాయచూర్
చంద్రహాస్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్
స్మార్ట్ సినిమాస్ - శ్రీరామ్‌పూర్ జంక్షన్
మల్లికార్జున ఎ/సి - మాన్వి
లక్ష్మీవేంకటేశ్వర్లు థియేటర్ - దేశాయ్‌క్యాంప్
లక్ష్మి 70 ఎ/సి - కర్టగి
శివమాత - తిరువార్
భారత్ ఎ/సి - దేవ్‌దుర్గ

UNANIMOUS EPIC BLOCKBUSTER
నేడే చూడండి

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్(3డి తెలుగు)
8.00,11.40,3.20,7.00,10.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
అంజలి ఎ/సి- సికింద్రాబాద్
Fully Renovated
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
8.30,12.05,3.40,7.15,10.40
3డి: 8.40,12.15,3.50,7.15,10.50
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
సంపూర్ణ 70 - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
ఆరాధన ఎ/సి - తార్నాక
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
రంగ ఎ/సి - జీడిమెట్ల
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరమణ 35 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్
వెంకటసాయి ఎ/సి - కీసర
శివరంజని - ఇస్నాపూర్
రాఘవేంద్ర - బీబీనగర్
శెట్టిసినిమాస్ - చౌదరిగూడ
VLS శ్రీదేవి - చిలకలగూడ
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర - గుమ్మడిదల

సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ (3డి హిందీ)
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర
సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సర్తకి 70 ఎ/సి - అల్వాల్

ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
7.40,8.00,8.05,8.05,8.15,8.25,8.30
11.15,11.35,11.40,11.45,12.00,
12.15,2.50,3.10,3.15,3.25,6.25
6.45,6.50,7.10,7.15,10.00,10.20
10.25(హిందీ 3డి) 10.50 (తెలుగు 3D) 11.50,3.30,7.00,10.40
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 7.30
8.00,8.15,11.05,11.35,11.45,12.25,
2.40,3.10,6.15,6.45,9.35,9.50,10.20
(హిందీ 2D) 6.05PM (తెలుగు 3D) 7.45
9.00,11.20,2.55,6.30,7.25,10.05
పివిఆర్ పిక్చర్స్ ఎ/సి - కొంపల్లి 8.20
8.30 12.00,12.15,12.30,3.10,3.203.3
0,6.40,7.00,7.20,10.15,10.30 10.40
(హిందీ 2D) 10.35 PM, (తెలుగు 3D)
8.30,12.10,3.15,6.40,9.50PM
అపరంజి - దిల్‌సుఖ్‌నగర్ 8.30
12.05,3.40,7.15,10.40 (తెలుగు 3D) 8.40,12.15,3.50,7.15,10.50
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
8.20,8.30,8.40,12.00,12.15,12.30
3.10,3.20,6.40,7.00,7.20,10.15,10.30
(హిందీ 2D) 2.55,10.05 (తెలుగు 3D) 8.30 12.10,3.15,6.40,9.50
ఏషియన్ రాఖిత - కాప్రా 8.20
8.30,12.00,12.15,3.10,3.20,
6.40,7.00,10.15,10.30(హిందీ 2D) 3.30(తమిళ్) 1.55(తెలుగు 3D)
8.45,12.30,3.45,7.40,10.50
జెబి మాల్ ఎ/సి - చందానగర్
8.10,8.20,8.30,8.40,11.45
11.50,12.00,12.30,3.30,3.40
3.50,4.00,6.40,6.50,7.00,7.25
10.10,10.25,10.35,10.45 (తెలుగు 3D) 8.45,12.30,3.45,7.40,10.50
ఫన్ కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 8.30
12.05,3.40,7.15,10.40 (తెలుగు 3D) 8.40,12.15,3.50,7.15 10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ (4D)(తెలుగు)
(తెలుగు 3D): 8.10,8.20,11.55, 12.05,
3.40,3.50,7.25,7.35,11.10,11.20,
(తెలుగు 3D): 08.00,9.10,9.25,
9.20,11.45,12.55,3.30,6.45,7.15,
10.30,10.40,11.00(హిందీ 2డి): 04.10
పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్
(తెలుగు 3D): 8.10,8.45,11.55, 12.30,
3.40,7.25,6.35,10.20,11.10 (తెలుగు 2D):8.20,8.30,8.40,10.50,12.05,
12.25,3.50,4.10,7.35, 7.10, 11.20
(హిందీ 2డి): 12.15, 10.55
పివిఆర్ ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి
(తెలుగు 3D): 8.10,8.20,11.55,12.05,
3.40,3.50,7.25,7.35,11.10,11.20
(తెలుగు 2D):8.40,12.25,7.15, 11.00
పివిఆర్ ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ
(తెలుగు 3D):8.00,8.55,11.45,3.00,
3.30,6.45,7.15,10.30,11.00, (తెలుగు 2D): 8.10, 8.20, 10.30, 11.55, 3.40,
7.25,6.55,11.10, (హిందీ 2డి): 12.05
పివిఆర్ ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి
(తెలుగు 3D): 8.20,8.55,12.05,3.00,3.50,
6.45,7.35,10.30,11.20(తెలుగు 2D):8.45,
9.45,10.00,12.30,4.15,7.15,11.00,11.10PM
పివిఆర్ పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్
(తెలుగు 3D): 8.00, 8.50, 11.45, 12.35,
3.30, 7.15, 7.25, 11.00, 11.10, (తెలుగు 2D): 8.20, 12.05, 03.50, 7.35, 11.20PM
పివిఆర్ వెక్ట్ రలేలియా ఎ/సి - పంజాగుట్ట
(తెలుగు 3D): 8.00,8.10,8.45, 11.45,
11.55,2.50,3.30,3.40,6.35, 7.15,
7.25,10.20,11.00,11.10(తెలుగు 2D):
8.20,8.50,10.05,10.20,12.05,3.50
7.05,7.35,11.20, (హిందీ 2డి): 12.35
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ (4D)(తెలుగు)
(తెలుగు 3D): 8.10,8.20,11.55, 12.05,
3.40,3.50,7.25,7.35,11.10,11.20,
(తెలుగు 3D): 08.00,9.10,9.25,
9.20,11.45,12.55,3.30,6.45,7.15,
10.30,10.40,11.00(హిందీ 2డి): 04.10
పివిఆర్ పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్
(తెలుగు 3D): 8.10,8.45,11.55, 12.30,
3.40,7.25,6.35,10.20,11.10 (తెలుగు 2D):8.20,8.30,8.40,10.50,12.05,
12.25,3.50,4.10,7.35, 7.10, 11.20
(హిందీ 2డి): 12.15, 10.55
పివిఆర్ ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి
(తెలుగు 3D): 8.10,8.20,11.55,12.05,
3.40,3.50,7.25,7.35,11.10,11.20
(తెలుగు 2D):8.40,12.25,7.15, 11.00
పివిఆర్ ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ
(తెలుగు 3D):8.00,8.55,11.45,3.00,